

ఎరువుల కోసం రైతులు ఇబ్బందులు

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని కామరాజుపేట సొసైటీలో ఎరువులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారు. వరి నాట్లు వేసిన నేపథ్యంలో ఎరువులు వేసే క్రమంలో రైతులు గ్రామంలో సొసైటీ వెళ్లి ఎరువులు అడుగితుంటే ఎరువులు, యూరియా తక్కువగా వచ్చిందని సొసైటీ అధికారులు చెప్పడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. దీనిపై సొసైటీ అధికారులను రైతులు నిలదీస్తున్నారు. జిల్లా కేంద్రం నుంచి ఎరువులు అతితక్కువగా వచ్చాయన్నారు. ప్రతి రైతుకూ పూర్తిస్థాయిలో ఎరువులు అందించే అవకాశం లేదన్నారు. వచ్చిన ఎరువులనే సరిపెట్టాల్సి వస్తుందన్నారు. ఉన్నత అధికారులకు తెలియజేసి రైతులకు పూర్తి స్థాయిలో ఎరువులు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గోదారికి పెరుగుతున్న వరద

- ధవళేశ్వరం బ్యారేజీ నుంచి 6.07 లక్షల క్యూసెక్కుల విడుదల
- నిలిచిపోయిన ఇసుక తవ్వకాలు



కాటన్ బ్యారేజీ నుంచి దిగువకు విడుదల అవుతున్న వరదనీరు

ప్రజాశక్తి -కొవ్వూరు

గోదావరి వరద పరవళ్లు తొక్కుతుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరిలో క్రమంగా వరద ఉధృతి పెరుగుతోంది. భద్రాచలం వద్ద వరద ఉప్పొంగుతుంది. ప్రస్తుతం అక్కడ 38.3 అడుగుల నీటి మట్టం నమోదైంది. ధవళేశ్వరం కాటన్ బ్యారేజీ వద్ద వరద నీటి ప్రవాహం క్రమంగా పెరుగుతుంది. ప్రస్తుతం అక్కడ 9.14 అడుగుల నీటి మట్టం నమోదైంది. దీంతో ఇరిగేషన్ అధికారులు బ్యారేజీకి చెందిన 175 గేట్లను పైకి లేని 6,09,682 క్యూసెక్కుల జలాలను సముద్రంలోకి విడిచి పెడుతున్నారు. ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాలోని మూడు డెల్టా కాలువలకు 2,100 క్యూసెక్కుల నీటిని తాగు, సాగునీటి అవసరాల నిమిత్తం విడుదల చేస్తున్నారు. తూర్పు డెల్టాకు 1,500 క్యూసెక్కులు, సెంట్రల్ డెల్టాకు 100, పశ్చిమ డెల్టాకు 500 క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేస్తున్నారు. వరద తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని గోదావరి హెడ్ వర్క్స్ ఇఇ జి.శ్రీనివాస్ తెలిపారు.

గోష్పాద క్షేత్రం స్నాన ఘట్టాన్ని ముంచెత్తిన వరద

గోదావరిలో వరద ఉధృతి క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో కొవ్వూరు గోష్పాద క్షేత్రంలోని స్నాన ఘట్టం మెట్లు పూర్తిగా నీట మునిగాయి స్నాన ఘట్టంలో వరద నీరు ప్రమాద భరితంగా ప్రవహిస్తుంది. ఈనెల 20 నాటికి ధవళేశ్వరం ఆనకట్ట వద్దకు గరిష్టంగా 10 లక్షల క్యూసెక్కుల నీరు చేరుతుందని జల వనరుల శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

జిల్లాలో 21.9 మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం

గడిచిన 24 గంటల్లో జిల్లా వ్యాప్తంగా 21.9 మిల్లీమీటర్ల సరాసరి వర్షపాతం నమోదైంది. కోరుకొండలో గరిష్టంగా 47 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. గోకవరంలో 33, రాజానగరంలో 28.2, రంగంపేటలో 28, అనపర్తిలో 27.4, ఉండ్రాజవరంలో 23.2, బిక్కవోలులో 22.8, రాజమండ్రి రూరల్‌లో 21.8, కడియంలో 20.4 పెరవలిలో 19.6, రాజమహేంద్రవరం అర్బన్‌లో 18.8, తాళ్లపూడిలో 18.4, చాగల్లులో 17.8 నిడదవోలులో 17.4 సీతానగరంలో 17, దేవరపల్లిలో 16.4 నల్లజర్లలో 15.6 గోపాలపురంలో 15.2 కొవ్వూరులో 7.8 మిల్లీమీటరల చొప్పున వర్షం కురిసింది

గోదావరిలో ఇసుక తవ్వకాలకు బ్రేక్ :

గోదావరిలో వరద ఉధతి క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో నదిలో పడవల సాయంతో ఇసుక సేకరణను అధికారులు తాత్కాలికంగా నిలిపివేశారు. వరద ఉధృతి నాలుగు లక్షల క్యూసెక్కులు తగ్గేంతవరకు ఇసుక తవ్వకాలు జరుపరాదని బోట్స్‌మెన్ సొసైటీ నిర్వాహకులకు సూచించారు. ఆదివారం మధ్యాహ్నం నుంచి గోదావరి నదిలో ఇసుక తవ్వకాలు నిలిచిపోయాయి. ర్యాంపుల్లో ఉన్న ఇసుకను లోడింగ్ చేశారు. ఇంకా వాడపల్లి వంటి పెద్ద ర్యాంపుల్లో కొంతమేరకు ఇసుక నిలువలు ఉన్నాయి. మంగళవారం మధ్యాహ్నం నాటికి పూర్తిగా ఖాళీ అయ్యా అవకాశం ఉంది.



మాట్లాడుతున్న అరుణ్

భావ ప్రకటనా స్వేచ్ఛను హరిస్తే సహించం

సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్
ఫ్లెక్సీలు, బ్యానర్ల నిషేదంపై భగ్గుమన్న అఖిలపక్షం

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ఫ్లెక్సీలు, బ్యానర్ల ఏర్పాటుపై ఆంక్షలు విధించడం భావ ప్రకటనా స్వేచ్ఛను హరించడమేనని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. ఫ్లెక్సీలను నిషేదంపై అఖిలపక్ష కమిటీ ఆధ్వర్యంలో పేపరుమిల్లు ఎదురుగా గల కృష్ణసాయి కళ్యాణ మండపంలో సోమవారం సమావేశం జరిగింది. ఈ సమవేశంలో అరుణ్ మాట్లాడుతూ నగర కార్పొరేషన్‌కు స్వచ్ఛ సర్వేక్షణ్‌లో అవార్డు లభించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. కాలుష్య నియంత్రణ, సుందరీ కరణ పేరుతో ప్రతిపక్షాల గొంతునొక్కే కుట్రను సహించబో మని హెచ్చరించారు. నగరంలో అధికార పార్టీ నేతల ఫ్లెక్సీలు, బ్యానర్లే అత్యధికంగా దర్శనమిస్తుంటాయని తెలిపారు. ప్రతిపక్ష పార్టీలు ఏదైనా ప్రత్యేక సందర్భంలో మినహా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవని తెలిపారు. గతంలో ఇటువంటి నిర్ణయాలు చేసి వెనకడుగు వేసిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రజలు, ప్రజా సంఘాల నుంచి ఎటువంటి అభిప్రాయమూ తీసుకోకుండా ఇటువంటి నిర్ణయాలు చేయడం శోచనీయం అన్నారు. స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్య నిర్వహణ, డ్రైయినేజీ వ్యవస్థ, స్వచ్ఛతకు, సుందరీకరణకు ప్రామాణికం అన్నారు. చిన్నపాటి వర్షానికే నగరం ముంపు భారిన పడుతోందని వివరించారు. ఇటువంటి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి బి.పవన్ మాట్లాడుతూ కార్పొరేషన్ అధికారులు తెలిపిన నిబంధనల ప్రకారం ఫ్లెక్సీలు ఎక్కడా ఏర్పాటు చేసే అవకాశం లేదన్నారు. నగరంలో అనేక మంది చిరు వ్యాపారులు తమ వ్యాపారం గురించి తెలియజేసేందుకు ఏర్పాటు చేసుకున్న బోర్డులను ఇప్పటికే టౌన్ ప్లానింగ్ అధికారులు ఆక్రమణల పేరుతో తొలగిస్తున్నారన్నారు. తాజా నిబంధనల నేపథ్యంలో సామాన్య ప్రజలు సైతం తమ ఇళ్లల్లో కార్యక్రమాలు, పుట్టిన రోజు ఫంక్షన్లకు బ్యానర్లు ఏర్పాటు చేసుకోలేని దుస్థితి రానుందని వివరించారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు టికె.విశ్వేశ్వరరెడ్డి మాట్లా డుతూ చిరు వ్యాపారుల అభివృద్ధిలో ఫెక్సీలు, బ్యానర్లు కీలక భూమిక పోషిస్తున్నాయన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని నిర్ణయాలు రాజమహేంద్రవరం నగర కార్పొరేషన్‌లో తీసుకుంటున్నారన్నారు. పన్నుల విధానం బ్రిటిష్ పాలనను తలపిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి నిర్ణయాలు వెనక్కి తీసుకోకుంటే కార్పొరేషన్ ముట్టడికి సిద్ధం అవుతామని హెచ్చరించారు. అఖిల పక్ష కమిటీ కన్వీనర్ బలరాం నాయుడు మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు, భారీ షోరూమ్‌లు ఏర్పాటు చేస్తున్న హోర్డింగ్‌లు కొన్ని సార్లు ప్రమాదాలకు కారణమవుతున్నాయని వివరించారు. తాజా నిర్ణయం సామాన్యులపై మరింత భారం కానుందని అన్నారు. ఈ ఆంక్షలను నిరసిస్తూ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేయాలని, అప్పటికీ సానుకూల నిర్ణయం తీసుకోకపోతే భవిష్యత్తు కార్యచరణకు సిద్ధం కావాలని అఖిలపక్ష తీర్మానించింది. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దువ్వాసి సత్యనారాయణ, కాంగ్రెస్ నాయకులు జె.రామారావు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత

నగరంలో బ్యానర్లు, ఫ్లెక్సీలపై నిషేధాన్ని ఎత్తివేయాలంటూ అఖిలపక్షం నాయకులు సోమవారం కలెక్టర్ పి.ప్రశాంతికి వినతిపత్రం అందించారు. ప్లాస్టిక్ నిషేధం పేరుతో ఫ్లెక్సీలు, బ్యానర్లపై నిషేధం తగదని వారు తెలిపారు. వెంటనే నిషేధాన్ని తొలగించాలని కోరారు. అఖిలపక్షం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తులతో ర్యాలీ

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం ప్రతినిధి

ఓటర్ల లిస్టులో బిజెపి ప్రభుత్వం చేసిన అవకతవకలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ టికె.విశ్వేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో 'ఓట్ చోర్ - గద్దే చోడ్' నినాదంతో సోమవారం కొవ్వొత్తులతో ప్రదర్శన నిర్వహించారు. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు షర్మిల రెడ్డి పిలుపుమేరకు ఈ కార్యక్రమాన్ని సోమవారం రాత్రి నిర్వహించారు. నగరంలోని కోట గుమ్మం శివుని బొమ్మ సెంటర్ నుంచి పాత కూరగాయల మార్కెట్ వద్ద గల గాంధీ, నెహ్రూ విగ్రహాల వరకు ఈ ప్రదర్శన సాగింది. ఈ సందర్భంగా టికె.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడారు. నరేంద్ర మోడీ ఈడిని అడ్డుపెట్టుకొని ప్రభుత్వ రంగ సంస్థ అయిన ఎన్నికల కమిషన్ ద్వారా భారీ మెజార్టీతో దశాబ్ద కాలంగా భారీ మెజార్టీతో విజయం సాధిస్తున్నారని ఆరోపించారు. ఈ అవకతవకల్లో అనేక అంశాలను కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ బయటపెట్టారని తెలిపారు. ఒకే డోర్ నెంబర్‌పై 60 మంది ఓట్లు సృష్టించారని, జీరో నంబర్ డోర్ నెంబర్ పై వందలాది ఓట్లు నమోదు చేశారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అరిగెల అరుణ్ కుమారి మాట్లాడుతూ ప్రధాని మోడీ దొంగ ఓట్లతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోత సరదా, నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ మేడవరపు భద్రం దొర, అనపర్తి నియోజకవర్గ కోఆర్డినేటర్ సత్తి బుల్లి రెడ్డి, రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వడయార్, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎస్‌కెవిటి స్కూల్ నుండి నందం గనిరాజు సెంటర్ మీదుగా మీదుగా జాంపేట గాంధీ బొమ్మ సెంటర్ నగర కాంగ్రెస్ అధ్యక్షులు బాలేపల్లి మురళీధర్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.



మాట్లాడుతున్న అరుణకుమారి

20- 20- 20తో కంటి చూపునకు రక్ష

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

20-20-20 సూత్రంతో కంటి చూపునకు రక్షణ కల్పించొచ్చని వేమగిరి, పరమహంస యోగానంద నేత్ర వైద్యశాల వైద్యులు డాక్టర్ ఎస్‌కె.కిరణ్ సూచించారు. సోమవారం ఉండ్రాజవరం బౌద్ధ ధమ్మ పీఠం ఆధ్వర్యంలో మైత్రేయ బుద్ధ విహార్‌లో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. అత్యధిక సమయం టీవీ వీక్షించేవారు, ల్యాప్‌టాప్‌లు, సెల్ ఫోన్‌లు, ట్యాబ్‌లు, నిరంతరం కంప్యూటర్లపై పని చేసే వారు తప్పనిసరిగా ప్రతి 20 నిమిషాలకోసారి, 20 సెకండ్ల పాటు, 20 అడుగుల దూరాన ఉన్న వస్తువును చూడాలన్నారు. తద్వారా కంటిపై ఒత్తిడి తగ్గి, కంటి చూపునకు రక్షణ కల్పిస్తుందని తెలిపారు. ఆ నియమాన్ని పాటించడం కోసం 20-20-20 అని నిపుణులు నామకరణం చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో 80 మందికి కంటి పరీక్షలు నిర్వహించగా, 20 మందికి శస్త్ర చికిత్సలు అవసరమయ్యాయని పీఠాధిపతి అనాలయో తెలిపారు. పరీక్షల అనంతరం ఐ డ్రాప్స్, టాబ్లెట్స్ ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలు అవసరమైన వారికి ఆశ్రమంలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేసి, వేమగిరి ఆసుపత్రికి ఉచితంగా బస్సులో తీసుకెళ్లనున్నట్లు ఆయన తెలిపారు. మంగళవారం ఆపరేషన్ అనంతరం, బుధవారం వారిని ఇళ్ల వద్ద దించనున్నట్లు పీఠాధిపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, టెక్నికల్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సహకరించిన వేమగిరి పరమహంస నేత్రాలయ సిబ్బందికి, వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు..

సమస్యల పరిష్కారానికి జవాబుదారీగా ఉండాలి


ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్



అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు జవాబుదారీగా ఉండాలని కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన పిజిఆర్‌ఎస్‌లో ఆమె పాల్గొన్నారు. మొత్తం 108 అర్జీలు స్వీకరించామని తెలిపారు. రెవెన్యూ శాఖకు 42, పంచాయత్ రాజ్ అండ్ గ్రామీణాభివృద్ధి శాఖకు 20, హోం శాఖకు 16, మానవ వనరుల శాఖ (పాఠశాల విద్య)కు 6, విద్యుత్ శాఖకు 5, ఇతర శాఖలకు సంబంధించి 24 ఫిర్యాదులు వచ్చాయని కలెక్టర్ తెలిపారు. గ్రీవెన్స్‌లో పునరావృతమవుతున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. నాణ్యమైన ప్రభుత్వ సేవలు అందించడంలో అధికారులు కృషి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

అలాగే రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయనే వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గోదావరి నదిలో వరదనీరు పెరగడం వల్ల ధవళేశ్వరం బ్యారేజీ నుంచి మంగళవారం 10 లక్షల క్యూసెక్కుల నీరు విడుదల చేసి మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసే అవకాశం ఉందని తెలిపారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ బలహీన వంతెనలు, కల్వర్టులపై వాహన రాకపోకలను నిలిపి వేయాలన్నారు. శిథిలావస్థలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలు, సంక్షేమ వసతిగృహాలు, పాఠశాలలను పరిశీలించి ఎటువంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ మూడు రోజులూ సచివాలయాల్లో సిబ్బంది 24 గంటలూ అందుబాటులో ఉండాలన్నారు. పంచాయతీల్లో పారిశుధ్యాన్ని కట్టుదిట్టంగా నిర్వహించాలని డిపిఒను ఆదేశించారు. అవసరమైన చోట్ల మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని వైద్యాధికారులకు సూచించారు. ఇప్పటికే జిల్లా, డివిజన్, మండల స్థాయి కేంద్రాల్లో కంట్రోల్ రూమ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్నరాముడు, డిఆర్ఒ టి.సీతారామమూర్తి తదితర అధికారులు పాల్గొన్నారు



తాడిపర్రులో ప్రమాణ స్వీకరం చేస్తున్న త్రిసభ్య కమిటీ

ఉత్సాహంగా త్రిసభ్య కమిటీల ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని సూర్యారావుపాలెం, తాడిపర్రు, పాలంగి గ్రామాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల త్రిసభ్య కమిటీల ప్రమాణ స్వీకారాలు సోమవారం జరిగాయి. సూర్యారావుపాలెం, పసలపూడి గ్రామాలకు సూర్యారావుపాలెం పిఎసిఎస్, పాలంగి, కె.సావరం గ్రామాలకు పాలంగి పిఎసిఎస్, తాడిపర్రు, వెలగదుర్రు గ్రామాలకు తాడిపర్రు పిఎసిఎస్‌ల త్రి సభ్య కమిటీలకు ఆచంట సాయిరాం, కాకర్ల నరసన్న, దుర్గా బాలకృష్ణ చైర్మన్లుగా, వీరితో పాటు మొగళ్లపు అమ్మన్న చౌదరి, తాళాబత్తుల వెంకటేశ్వరరావు, కొడమంచిలి ఏసేబు, వడ్డి దుర్గాప్రసాద్, మట్ట వీరవెంకటసత్యనారాయణ, ఉగ్రింకల సత్యనారాయణ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కమిటీలకు పలువురు పుష్ప గుచ్చాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు.

యూరియా అందించాలని వినతి

ప్రజాశక్తి - సీతానగరం

యూరియాను అందించాలని రఘుదేవపురం గ్రామ రైతులు, సహకార సంఘం చైర్మన్లు సోమవారం మండల వ్యవసాయ అధికారి గౌరీదేవికి వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ రఘుదేవపురం గ్రామంలో సుమారు 3 వేల ఎకరాల్లో వరి పంట సాగు చేస్తున్నామన్నారు. ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు వ్యవసాయ సహకార సంఘానికి 111 మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే వచ్చిందని రైతులు తెలిపారు. ప్రస్తుతం పంటకు ఎకరానికి రెండు బస్తాల చొప్పున యూరియా అత్యవసరమన్నారు. అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, తక్షణమే 60 మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం అందించిన వారిలో సహకార సంఘ చైర్మన్ కవల గంగారావు, పెందుర్తి విజయభాస్కర్, వాతాడ సత్తిబాబు, రైతులు ఉన్నారు.



వినతిపత్రం అందిస్తున సొసైటీ చైర్మన్లు, రైతులు

అనాథలకు నిత్యావసరాల పంపిణీ

ప్రజాశక్తి - చాగల్లు

మండలంలోని మీనా నగరం గ్రామం అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం అనాథ పిల్లలకు బియ్యం, పప్పు, బిస్కెట్లు, చాక్లెట్లు ఇతర సరుకులను పిల్లలకు అందజేశారు. మీనా నగరం అంబేద్కర్ యూత్ ఇంకా రానున్న కాలంలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని అంబేద్కర్ యూత్ అధ్యక్షులు పుచ్చకాయ రాజశేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యూత్ క్రిస్టియన్ యూత్ పెద్దలు చిన్నలు అందరూ పాల్గొన్నారు


అర్బన్ బ్యాంక్ అధ్యక్షుడు మద్దిపట్లకు సత్కారం

ప్రజాశక్తి -కొవ్వూరు

నాలుగు దశాబ్దాల నుంచి అర్బన్ బ్యాంకును అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడంలో మద్దిపట్ల శివరామకృష్ణ చేస్తున్న కృషి అభినందనీయమని ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ సేవా పురస్కారం అందుకున్న శివరామకృష్ణను టిడిపి పట్టణ కార్యాలయంలో సోమవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శివరామకష్ణకు పూలమాలలు వేసి శాలుటవ కప్పి ఘనంగా సత్కరించారు. టిడిపి నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, మాజీ మున్సిపల్ చైర్మన్ సూరపనేని చిన్ని, ఎఎంసి చైర్మన్ నాదెండ్ల శ్రీరామ్, పాటి చినబాబుచౌదరి, పెనుమాక జయరాజు, దాయన రామకృష్ణ, ఎ.రామకృష్ణ, నాయకులు శివరామకృష్ణను ఘనంగా సత్కరించారు.



శివరామకృష్ణను సత్కరిస్తున్న ఎంఎల్ఎ ముప్పిడి తదితరులు



శాంతిభద్రలకు పటిష్ట చర్యలు : డిఎస్‌పి

ప్రజాశక్తి - కొవ్వూరు

గతేడాది వినాయక చవితి ఉత్సవాల ఊరేగింపులో అల్లర్లు చెలరేగిన దృష్ట్యా ఈ ఏడాది శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ముందస్తుగా పటిష్టమైన చర్యలు తీసుకుంటామని డిఎస్‌పి జి.దేవకుమార్ స్పష్టం చేశారు. పట్టణంలోని శ్రీరామ కాలనీని ఆయన సోమవారం సందర్శించారు. స్థానికులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. పోలీసుల నిబంధనలకు లోబడి ఉత్సవ ఊరేగింపులు కొనసాగేలా చర్యలు తీసుకుంటామన్నారు. గతేడాది తలెత్తిన వివాదాన్ని విస్మరించి సామరస్య పూర్వకంగా మెలగాలని సూచించారు. రాజీవ్ కాలనీ వాసులతో కూడా మాట్లాడతామని, ఎలాంటి అల్లర్లకు వివాదాలకు ఆస్కారం లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని ఆయన సూచించారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే నేరుగా పట్టణ పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఆయన వెంట పట్టణ సిఐ పి.విశ్వం ఉన్నారు.

మిథున్‌రెడ్డితో మాజీ ఎంఎల్ఎ కేతిరెడ్డి ములాఖత్


ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

మద్యం కుంభకోణం కేసులో రాజమహేంద్రవరం సెంట్రల్ జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్న వైసిపి ఎంపీ పెద్దిరెడ్డి మిథురెడ్డిని మాజీ ఎంఎల్ఎలు కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, వైసిపి నాయకుడు సువాసి బాలసుబ్రహ్మణం సోమవారం ములాఖత్ అయ్యారు. అనంతరం వారు మాజీ ఎంపీ ఉండవల్లి నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. వారి వెంట మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్‌రామ్ తదితరులుఉన్నారు.

నూలు వారి సత్రం కార్యవర్గం ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి -కొవ్వూరు

నూలు వారి సత్రం ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా నాళం వీరవెంకటశ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నూలు వారి సత్రం కళ్యాణ మండపంలో సోమవారం నిర్వహించిన ప్రమాణ స్వీకారోత్సవంలో ఎంఎల్ఎ ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. ట్రస్ట్ బోర్డ్ ఆస్తుల పరిరక్షణకు నూతన పాలకవర్గం చర్యలు తీసుకోవాలని సూచించారు. పాలకవర్గం బాధ్యతాయుతంగా పని చేయాలన్నారు. సభ్యులుగా బాలదారి ఉమాపతి, టి.సత్యసాయి విజయభాస్కర్, ఎం.నాగమణి, టి.అంజిబాబు, ముప్పన లోకేశ్వరసాంబశౌర్య, దేవల్ల సత్యవాణి, మాదిరెడ్డి కృష్ణవేణి, కొల్లి సుజాత ప్రమాణ స్వీకారం చేశారు. నియోజకవర్గ టిడిపి ద్విసభ్య కమిటీ సభ్యుడు కంఠమణి రామకృష్ణ, కూటమి నాయకులు పాల్గొన్నారు. నూతన పాలకవర్గం సభ్యులను పూలమాలలతో ఘనంగా సత్కరించారు.



ప్రమాణ స్వీకారం చేసినూలు సత్రం పాలకవర్గం

మట్టి వినాయకునితో చవితి ఉత్సవాలు

ప్రజాశక్తి - కడియం

వినాయక చవితి సందర్భంగా మట్టి వినాయకుడిని పూజించి, కాలుష్య రహిత చవితిని జరుపుకోవాలని డిఎస్‌పి భవ్య కిషోర్ అన్నారు. కడియం మండలంలోని వినాయక దేవాలయాల కమిటీ సభ్యులతో కడియం పెద్ద వినాయకుడి గుడివద్ద సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడారు. వినాయక మండపాల ఏర్పాటుకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. గణేష్ నవరాత్రులకు పోలీసులు భద్రతా ఏర్పాట్లు పటిష్టం చేస్తున్నారని, మండపాల ఏర్పాటు, నిమజ్జనం మరియు ఇతర కార్యక్రమాలకు సంబంధించి కొన్ని నియమాలను జారీ చేశారని తెలిపారు. ప్రజలు ఈ నియమాలను పాటించాలన్నారు. శాంతియుతంగా పండుగ జరుపుకోవాలని కోరారు. మండపాల వద్ద భద్రతా ప్రమాణాలు పాటించాలని, అగ్నిమాపక పరికరాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లను పోలీసులు పర్యవేక్షిస్తారన్నారు. విగ్రహాల ఎత్తు, మండపాల ఏర్పాటు, నిమజ్జనం వంటి వాటికి సంబంధించి కొన్ని నియమాలు ఉంటాయని, వాటిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కడియం సిఐ అల్లు వెంకటేశ్వరరావు, ఎస్ఐ దుర్గాప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పాపన్న గౌడ్ జయంతి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మండలంలోని తాడిపర్రులో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి సూరిబాబు, వెలిగట్ల అప్పారావు, కట్టా వెంకటేశ్వరరావు, వేముల సత్యనారాయణ, అబ్బు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చాగల్లు : సర్దార్ పాపన్న గౌడ్ జయంతిని ఎస్.ముప్పవరం, బ్రాహ్మణగూడెం, గరప్పాడు, ఊనగట్ల, చిక్కాల గ్రామాల్లో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహానికి పూల దండలు వేసి నివాళు లర్పించారు. టిడిపి నాయకుడు కారంకి నాగేశ్వరరావు, రేలంగి పండు, పాల్గొన్నారు. మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

నేరాలు ఘోరాలు



అదుపు తప్పిన ఒఎన్‌జిసి ఆయిల్ ట్యాంకర్

అదుపు తప్పిన ఆయిల్ ట్యాంకర్

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

ఎస్.యానం ఒఎన్‌జిసి ఆన్ లోడింగ్ పాయింట్‌కు వెళుతున్న ఒఎన్‌జిసి ఆయిల్ ట్యాంకర్ సోమవారం అల్లివారి పేట వద్ద అదుపుతప్పి పక్కనే ఉన్న చెరువులోకి జారిపోయింది. దీంతో రహదారిపై రోడ్డుకు అడ్డంగా ఆయిల్ ట్యాంకర్ నిలిచిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ట్యాంకర్ నిండా క్రూడ్ ఆయిల్, గ్యాస్ ఉండటంతో ప్రజల ఆందోళన చెందుతున్నారు.

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని చొప్పెల్ల శివారు పంట పొలాల్లో పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ జి.నరేష్ సోమవారం తెలిపారు. మండలంలో వివిధ ప్రదేశాలలో పేకాట శిబిరాలు నిర్వహిస్తున్నట్లు సమాచారంతో ప్రత్యేక నిఘాను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చొప్పెల్ల శివారు పొలాల్లో మందపు సమాచారం మేరకు ఆకస్మిక దాడి చేసి పేకాడుతున్న నలుగురిని అదుపులోకి తీసుకొని, వారి నుంచి రూ.2 వేల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే ఏపీ గేమింగ్ యాక్ట్‌పై కేసు నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు.

నకిలీ కరెన్సీ కేసులో ముగ్గురికి జైలు శిక్ష

ప్రజాశక్తి -కొవ్వూరు

నకిలీ కరెన్సీ తయారీ కేసులో ముగ్గురు వ్యక్తులకు కొవ్వూరు ప్రిన్సిపల్ అసిస్టెంట్ సెషన్స్ న్యాయమూర్తి జివిఎల్.సరస్వతి 14 ఏళ్ల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ సోమవారం తీర్పునిచ్చారు. నకిలీ కరెన్సీ కేసులో 2013లో రూరల్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసులో నిందితులైన ఐ.పంగిడికి చెందిన చదలవాడ అనిల్ కుమార్, నర్సీపట్నంకు చెందిన తమ్మెంపు రంజిత్ సింగ్, ఏలూరుకు చెందిన ఎల్లంపల్లి శ్రీనివాసరావులపై నేరం రుజువు కావడతో న్యాయమూర్తి ఈ శిక్ష విధించినట్లు రూరల్ ఎస్ఐ కె.శ్రీహరిరావు తెలిపారు. ఈ కేసులో ఆరుగురు నిందితులు కాగా ముగ్గురు గతంలో మృతి చెందారు. అప్పటి ఎస్ఐ అర్జున్‌రాజు కేసు నమోదు చేయగా అనంతరం వచ్చిన ఎస్ఐ ఎం.జయబాబు నిందితులను అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు.

కొట్లాట ఘటనలో పలువురిపై కేసుల నమోదు

ప్రజాశక్తి - గోపాలపురం

కొట్లాట ఘటనలో ఇరువురిపై కేసులు నమోదు చేశామని ఎస్ఐ పి.మనోహర్ తెలిపారు. శనివారం రాత్రి స్థానిక బిసి కాలనీలో కృష్ణాష్టమి వేడుకల అనంతరం ఓ గ్రూపునకు చెందిన యువకులకు సంబంధించి వాట్సప్ గ్రూపులో వాయిస్ మెసేజ్ రూపంలో గొడవ జరిగింది. మెసేజులు పెట్టిన యువకుడని అదే గ్రూపులోని కొందరు యువకులు టాక్సీ స్టాండ్ సమీపంలో ఉన్న చికెన్ షాప్‌లోకి తీసుకెళ్లి కొట్టారు. ఈ సమయంలో అదే షాపు ఎదురుగా మరొక షాపులో ఉన్న ఉప్పరగూడేనికి చెందిన ఎస్‌సి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తితో వారు వాగ్వాదానికిదిగారు. అక్కడున్నవ ఆరు సర్ది చెప్పడంతో వెళ్లిపోయారు. అనంతరం ఆదివారం సాయంత్రం ట్యాక్సీ స్టాండ్ సమీపంలో ఇరుగ్రూపులు ఘర్షణకు దిగాయి. ఈ ఘర్షణలో పలువురు గాయపడ్డారు. వారిని సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. దీంతో ఇరు గ్రూపులకు చెందినవారు పెద్ద సంఖ్యలో పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. దేవరపల్లి సిఐ నాగేశ్వర్‌నాయక్ అక్కడకు చేరుకుని ఆందోళనకారులను చెదరగొట్టారు. కొవ్వూరు డిఎస్‌పి జి.దేవకుమార్, సిఐ నాగేశ్వర్‌నాయక్ బాధితుల నుంచి వివరాలు సేకరించారు. ఈ మేరకు కేసులు నమోదు చేశారు. అలాగే జాతీయ రహదారిపై ధర్నాకు దిగిన కొంతమంది యువకులపైనా కేసులు నమోదు చేశామని తెలిపారు. ఆదివారం నుంచి గోపాలపురంలో 144 సెక్షన్ అమల్లో ఉందని తెలిపారు.

బైకు పైనుంచి పడి బాలునికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-గోపాలపురం

ద్విచక్ర వాహనం అదుపుతప్పి పడడంతో ఓ బాలుడికి తీవ్ర గాయాలయ్యాయి. కోమటికుంట గ్రామానికి చెందిన దాసరి ధనుష్, దాసరి దయ అన్నదమ్ములు. హెయిర్ కటింగ్ నిమిత్తం తన బాబాయ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై వారు గోపాలపురం వెళ్లారు. గోపాలపురం దాటిన తరువాత వారి బైకు అదుపుతప్పి పడింది. ఈ ప్రమాదంలో ధనుష్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. మిగిలిన ఇద్దరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వారిని గోపాలపురం సిహెచ్‌సికి తరలించారు. తీవ్రంగా గాయపడిన బాలుడిని మెరుగైన వైద్యం కోసం ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు.

అదనపు కట్నంపై కేసు

ప్రజాశక్తి - సీతానగరం

అదనపు కట్నం తీసుకురావాలంటూ భర్త, అతని కుటుంబ సభ్యులు చిత్రహింసలకు పాల్పడుతున్నట్టు సీతానగరం మండలం చీపురుపల్లి గ్రామానికి చెందిన తొర్లపాటి సంధ్యారాణి సోమవారం సీతానగరం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు సంధ్యారాణి భర్త జువ్వల రాజకుమార్, అత్తమామలపై కేసు నమోదు చేశామని ఎస్ఐ డి.రామ్‌కుమార్ తెలిపారు.

90 లీటర్ల సారా స్వాధీనం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని ఇనగంటివారిపేట ఏటుగట్టు వద్ద సారాను తరలిస్తుండగా వీరెల్లి రాము అనే వ్యక్తిని అరెస్టు చేసి, మూడు సంచులలో 90 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ రామ్‌కుమార్ తెలిపారు. కేసు నమోదు చేసి నిందితుని కోర్టులో హాజరు పరుస్తామని ఆయన తెలిపారు.

యానాం వార్తలు



పందిరి రాట వేస్తున్న కమిటీ సభ్యులు

చవితి వేడుకలకు పందిరి రాట ముహూర్తం

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాలపేట రామాలయం సెంటర్‌లో వరసిద్ధి వినాయక 17వ నవరాత్ర మహోత్సవాలను పురస్కరించుకుని పందిరి రాట ముహూర్తం సోమవారం ఘనంగా నిర్వహించారు. కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి కోన రామచంద్రరావు, చక్రవేణి దంపతులు పందిరిరాట వేశారు. ఈ నెల 27 నుంచి గణపతి నవరాత్రి మహోత్సవాలను నిర్వహించనున్నారు. ఈ మేరకు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఉత్సవాలలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కమిటీ ప్రతినిధులు కోరారు.

సుభాష్ చంద్రబోస్‌కి నివాళి

ప్రజాశక్తి - యానాం

విప్లవ వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో సోమవారం అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీరోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐ అదరసన్, కొల్లు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



డ్రైనేజీని పరిశీలిస్తున్న ఎంఎల్ఏ అశోక్

డ్రైనేజీ దుర్వాసనతో అవస్థలు

ప్రజాశక్తి - యానాం

స్థానిక త్యాగరాయ వీధిలో ఉన్న డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉండని, పూడిక తీయకపోవడంతో చెత్త చెదారంతో దుర్వాసన వెదజల్లుతుండని, ఉసుప్రతికి వెళ్తున్నవారు కూడా ఈ దుర్వాసనతో చాలా ఇబ్బందులు పడుతున్నారని స్థానిక ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌కు స్థానికులు ఫిర్యాదు చేశారు. తక్షణమే ఎంఎల్ఏ అశోక్ సంబంధిత అధికారులతో కలిసి ఆ డ్రైనేజీని పరిశీలించారు. పూడికతీత పనులు చేపట్టాలని సూచించారు. ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మెట్టకూరు ఆది ఆంధ్ర పేటలో రామాలయం మరమ్మతు పనులను ఆయన పరిశీలించారు.

అందుబాటులోకి ఆధార్ సేవలు

ప్రజాశక్తి - సీతానగరం

ఆధార్ సేవలు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి ఎంపిడిఒ భారతి కీలక నిర్ణయం తీసుకున్నారు. ప్రజల సౌలభ్యం కోసం, మంగళవారం నుంచి బొబ్బిలంక గ్రామ సచివాలయం-1లో ఆధార్ సేవలను ప్రారంభించనున్నట్లు ఎంపిడిఒ తెలిపారు. నూతన ఆధార్ నమోదు, అప్‌డేట్స్, మార్పులు, లేదా ఇతర సేవలు అవసరమైనప్పుడు వారు చాలా దూరం ప్రయాణించాల్సి వచ్చేది. ఈ సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు ఈ కొత్త కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. దీనివల్ల సీతానగరం మండలంలోని బొబ్బిలంక పరిసర గ్రామాల ప్రజలకు ప్రయాణ భారం తగ్గి, సమయం ఆదా అవుతుంది. ఈ అవకాశాన్ని మండల ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఇకపై బొబ్బిలంక గ్రామ సచివాలయం 1లో అని రోజుల పాటు ఆధార్ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి - సీతానగరం

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా మండలంలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ శ్రీనివాస్ సూచించారు. వర్షాల కారణంగా వాగులు, వంకలు పొంగి పొర్లే అవకాశం ఉందన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు సురక్షితమైన ప్రదేశాలకు వెళ్లాలని కోరారు. పాత, శిథిలావస్థలో ఉన్న ఇళ్లలో నివసించేవారు జాగ్రత్తగా ఉండాలన్నారు. అవసరమైతే తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలి వెళ్లాలన్నారు. మండలంలో సహాయక చర్యల కోసం అధికారులు, సిబ్బంది సిద్ధంగా ఉన్నారని, ఏమైనా ఆపద సంభవిస్తే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని, ప్రభుత్వ సూచనలను పాటిస్తూ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

ఆరుతడి సాగుపై రైతులకు అవగాహన

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని మల్లవరంలో సోమవారం వరిలో ఆరుతడి పద్ధతిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు ప్రాజెక్టు మేనేజర్ వలి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధి విధానాలు, వాతావరణం లో వచ్చే మార్పులు గురించి చెప్పారు వరి పొలంలో ఆరుతడి అనేది చాలా మంచి పద్ధతన్నారు. దీని వల్ల నీటి, విద్యుత్ ఆదా అవుతుందన్నారు. తెగుళ్ల బెడద తగ్గుతుందన్నారు. అగ్రికల్చర్ ఆఫీసర్ కె.వేణుగోపాల్ మాట్లాడుతూ ప్రతి రైతు పొలంలో కొంత భాగంలోనైనా ప్రకృతి సాగు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ వరలక్ష్మి, సిఆర్‌పిలు శ్రీనివాస్, పొలవేణి, రత్నకుమారి పాల్గొన్నారు.



జగన్నాథంకు నివాళులర్పిస్తున్న ఎంఎల్‌ఎ చినరాజప్ప

'పాలకుర్తి' సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - సామర్లకోట

ఎంపిటిసి సభ్యునిగా పాలకుర్తి జగన్నాథం అందించిన సేవలు అభినందనీయమని పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. ఇటీవల ఆకస్మికంగా మతి చెందిన జి.మేడపాడు మాజీ ఎంపిటిసి పాలకుర్తి జగన్నాథం కుటుంబాన్ని సోమవారం ఎంఎల్ఎ పరామర్శించారు. ఈ సందర్భంగా జగన్నాథం చిత్రపటానికి ఆయన పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు పాలకుర్తి శ్రీనివాసాచార్యులు చౌదరి, టిడిపి మండల అధ్యక్షుడు ముమ్మిడి శ్రీరాములు, సొసైటీ అధ్యక్షుడు పాలకుర్తి వీరభవనారాయణ, టిడిపి జిల్లా నాయకులు గుమ్మళ్ల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

ఉచితంగా కుల ధ్రువీకరణ పత్రాలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

స్థానిక సచివాలయాల నుంచి ఇప్పటి వరకు ఎటువంటి కుల ధ్రువీకరణ పత్రమూ స్వీకరించని వారికి ప్రభుత్వ ఆదేశాల మేరకు కుల ధ్రువీకరణ పత్రాలు ఉచితంగా అందిస్తామని తహశీల్దార్ పిఎన్‌డి.ప్రసాద్ సోమవారం తెలిపారు. గ్రామ సచివాలయాల ద్వారా సుమోటోగా సేకరించిన వివరాల ప్రకారం మండలంలో మొత్తం 16,455 మందికి కుల దవీకరణ పత్రం అవసరం ఉన్నట్లుగా గుర్తించామన్నారు. వీటి కోసం లబ్ధిదారులు ఆయా గ్రామాల్లో విఆర్‌ఒలను కలవాలన్నారు. ఆధార్ కార్డు, లేదా వారి కుల ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలని సూచించారు. సచివాలయాల నుంచి సిబ్బంది లబ్ధిదారులకు ఫోన్ చేస్తే, వారికి సహకరించి, వివరాలు తెలపాలని కోరారు. కుల ధ్రువీకరణ పత్రం కోసం ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదని తెలిపారు.

'తంటికొండ'కు నిధులు కేటాయించాలని వినతి

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని తంటికొండ దేవస్థాన అభివృద్ధికి నిధులు కేటాయించాలంటూ దేవస్థాన చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర ఆధ్వర్యంలో ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి, టిడిపి నాయకులు కలెక్టర్ పి.ప్రశాంతికి సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా దేవస్థాన చైర్మన్ బద్దిరెడ్డి అచ్చన్నదొర మాట్లాడుతూ పుష్కరాల నిధుల్లో ఆలయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎంతో చరిత్ర కలిగిన ప్రాముఖ్యమైన తంటి కొండపై వెంకన్న ఆలయానికి నిధులు కేటాయించాలని కోరామన్నారు. ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ హయాంలో గుడి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మలిరెడ్డి వెంకటశ్రీధర్(సిరి), కమిటీ సభ్యులు బొట్టా రామకృష్ణ, చింతల నాగు, చప్పిడి పెంటరాజు, ఆలయ అధికారులు చిన్న, ఆలయ పురోహితులు ఫణి, చిట్టిబాబు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ సత్యప్రసాద్‌కు నివాళి

ప్రజాశక్తి - సీతానగరం

ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్ట్ బండి సత్యప్రసాద్‌కు పలువురు నివాళి అర్పించారు. సత్యప్రసాద్ సంతాప సభను సోమవారం సీతానగరం బస్టాండ్ సమీపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజానగరం నియోజకవర్గంలోని జర్నలిస్టులు, నాయకులు, అధికారులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ అంకం శ్రీనివాస్, ఎంపిడిఒ భారతి, ఎపిఒ సత్యవతి, ఎస్ఐ డి.రామ్ కుమార్ మాట్లాడారు. సత్యప్రసాద్‌తో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐఎంఎల్ఎ రాష్ట్ర కార్యదర్శి పలివెల వీరబాబు మాట్లాడుతూ సత్య ప్రసాద్ అందరితో ఎంతో మంచిగా వ్యవహరించి అభిమానాన్ని చూరగొన్నారన్నారు. ఆయన సేవలు మరువలేనివన్నారు. ఈ సంతాప సభలో ఏకుల జితేంద్ర, బత్తుల వీరభద్రరావు, నందమూరి చిట్టిస్వామి, సీతానగరం మండల స్వర్ణాంధ్ర ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

మహిళను రక్షించిన ట్రాఫిక్ పోలీసులు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట రైల్వే గేట్ వద్ద సోమవారం ఆత్మహత్యకు యత్నించిన మహిళను ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా వ్యవహరించి రక్షించారు. రైల్వే ట్రాక్‌పైకి పరుగులు తీసిన మహిళను గుర్తించి, ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు, సిబ్బంది సన్యాసిరావు, ఈశ్వరరావు, రంగరావు వెంటనే స్పందించి మహిళను కాపాడారు. బాధితురాలిని స్థానిక జగ్గమ్మగారిపేటకు చెందిన పోలవరపు నూకరత్నంగా గుర్తించారు. ఆమె అత్తగారిల్లు తునిలో ఉన్నట్లు సమాచారం. భర్త, సవతి తల్లి నుంచి ఆదరణ లేకపోవడంతో ఆత్మహత్యకు పాల్పడాలని ఆమె నిర్ణయించుకున్నట్లు తెలిపింది. అనంతరం ట్రాఫిక్ ఎస్ఐ గరగారావు ఆమెకు కౌన్సెలింగ్ ఇచ్చారు. మహిళ ప్రాణాలను కాపాడిన ఎస్ఐ గరగారావు, ట్రాఫిక్ సిబ్బందిని పలువురు అభినందించారు. బాధితురాలి సమాచారం మేరకు సామర్లకోట పోలీస్ స్టేషన్‌లో తల్లిదండ్రులకు ఆమెను అప్పగించారు.



రెడ్‌క్రాస్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ చినరాజప్ప

రెడ్ క్రాస్ సొసైటీ భవనం ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక కోర్టు కాంప్లెక్స్ సమీపంలో రూ.40 లక్షలతో నిర్మించిన రెడ్ క్రాస్ సొసైటీ నూతన భవనాన్ని సోమవారం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప ప్రారంభించారు. ఈ భవనాన్ని హైదరాబాద్‌కు చెందిన కాజా స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో నిర్మించారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ తుమ్మల బాబు, రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, ఆర్‌డిఒ కె.శ్రీరమణి, రెడ్ క్రాస్ చైర్మన్ సిహెచ్.విజయ్ ప్రకాష్, సెక్రటరీ శివకుమార్, డోనర్ కాజా రాజేశ్వరరావు, మున్సిపల్ ఛైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు, మున్సిపల్ మాజీ చైర్మన్ రాజా సూరిబాబు రాజు, ఆర్.ప్రభాకర్‌రావు, పి.సీతాదేవి, షేక్ ముస్తఫా, కెఆర్‌కె.చౌదరి, బిక్కిన విశ్వేశ్వరరావు, కౌన్సిలర్ తాటికొండ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.



క్యాంటీన్‌లో అన్నదానం చేస్తున్న ఎంఎల్‌ఎ నెహ్రూ

అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం

ప్రజాశక్తి - జగ్గంపేట

స్థానిక ఎన్‌టిఆర్ విగ్రహం వద్ద సోమవారం నిర్వహించిన అన్న క్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేశారు. ఈ క్యాంటీన్‌కు టిడిపి మండల అధ్యక్షుడు వీరంరెడ్డి రామలింగేశ్వర స్వామి సాయం అందించగా ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొని పేదలకు ఆహారం వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, బుర్రి సత్తిబాబు, రాయి సాయి, చాగంటి సత్యనారాయణ, డేగల సత్తిబాబు, ఎస్‌వి.ప్రసాద్, మారిశెట్టి గంగ, పుర్రె వీరబాబు పాల్గొన్నారు.

భీమేశ్వరాలయంలో నేడు వేద సభ

ప్రజాశక్తి - సామర్లకోట

కుమార రామ భీమేశ్వరాలయంలో మంగళవారం వేద సభ నిర్వహిస్తున్నట్లు ఆలయ ఇఒ బళ్ళ నీలకంఠం, వేద పరిషత్ నిర్వాహకులు గ్రంధి సత్య రామకృష్ణ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బాలా త్రిపుర సుందరి వేద పరిషత్ ఆధ్వర్యంలో 27వ వేద సభ పండిత సన్మాన కార్యక్రమాలను భీమేశ్వరాలయంలో ఉదయం 8 గంటల నుంచి నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన వేద పండితులకు సత్కారం నిర్వహించనున్నట్టు తెలిపారు.

సొసైటీ కమిటీ ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి - ఐ.పోలవరం

ఐ.పోలవరం పిఎసిఎస్ త్రీ మెన్ కమిటీ ఛైర్మన్‌గా కాకర్లపూడి సత్య వెంకట రాయపరాజు, డైరెక్టర్లుగా మద్దిరెడ్డి కుమార్, చోడిశెట్టి వీరబాబు ప్రమాణస్వీకారం చేశారు. సోమవారం సొసైటీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో సొసైటీ ప్రత్యేక అధికారి టి.ఫణిపేర్రాజు ఆధ్వర్యంలో ఎంఎల్‌సి పేరాబత్తుల రాజశేఖరం, ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, డిసిసిబి ఛైర్మన్ తుమ్మల రామస్వామి సమక్షంలో వారు ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్ఎ చెల్లి వివేకానంద, నాయకులు సాగిరాజు సూరిబాబురాజు, కాకర్లపూడి రాజేష్, అశోక్, చిలువూరి సుబ్బరాజు, గుత్తుల సాయి, చిక్కాల శ్రీనివాస్, పెంటా రవిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

టిడిపిలో విశ్రాంత ఉద్యోగుల చేరిక

ప్రజాశక్తి - జగ్గంపేట

ఇద్దరు విశ్రాంత ఉద్యోగులు సోమవారం టిడిపిలో చేరాఉరు. మామిడాడకు చెందిన రిటైర్డ్ హెచ్‌ఎం పసగడుగుల బాబూరావు, గండేపల్లి మండలం జెడ్.రాగంపేటకు చెందిన రిటైర్డ్ ఎంఇఒ కంటే ఉదయ భాస్కర్ చౌదరి వారి అనుచరులతో టిడిపిలో చేరారు. వారికి ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ స్థానిక టిడిపి కార్యాలయంలో పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలోకి చంద్రబాబు పాలన విధానాన్ని సమర్థిస్తూ చేరిని వారికి స్వాగతం పలుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, జీను మణిబాబు, మారిశెట్టి భద్రం, కందుల చిట్టిబాబు, బుర్రి సత్తిబాబు, తోలేటి సూర్యనారాయణ, కోన బాబూరావు, మంచాల మల్లేశ్వరరావు, చంద్రమౌళి వెంకట శాస్త్రి, గోన చక్రరావు పాల్గొన్నారు.

మునికూడలిలో పాఠశాల భవనం ప్రారంభం

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని మునికూడలి గ్రామంలో నూతనంగా నిర్మించిన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల భవనాన్ని రుడా చైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, బిజెపి ఇన్‌ఛార్జ్ నీరుకొండ వీరన్నచౌదరి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో బత్తుల వెంకట లక్ష్మి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. శ్రద్ధగా చదువుకుని, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వరి పంట సంరక్షణ చర్యలు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

వర్షాలతో నీట మునిగిన పంటను సంరక్షించేందుకు తగిన చర్యలు తీసుకుంటే పంటను కాపాడుకోవచ్చునని మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.గిరిజారాణి అన్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు పల్లపు ప్రాంతాలలో వరి పంట ఊడ్చిన దశ నుంచి పిలకలు దశలో నీట ముంపునకు గురైందన్నారు. ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేసిన ఎంటియు 1318, స్వర్ణ, సంపద స్వర్ణ, ఎంటియు 1061, ఎంపియు 1064 రకాలు ఐదు రోజుల వరకు ముంపును తట్టుకుంటాయని అన్నారు. పంట ఊడ్చిన వెంటనే నీట మునిగిన మొక్కలు చనిపోయిన ఎడల మనేదలు వేసుకోవాలన్నారు. నారుమడి లేదా ఎద పద్ధతిలో విత్తిన పొలం నీట మునిగితే నారుమడిలో విత్తనం చల్లిన వెంటనే మూడు కన్నా ఎక్కువ రోజులు నీట మునిగితే మొలక శాతం గణనీయంగా తగ్గుతుందని, వీలైనంత త్వరగా మడిలో నుంచి నీరు బయటకు తీసి వేసి పొలం ఆరబెట్టాలని అన్నారు. అనంతరం 5 సెంట్ల నారుమడికి 1.0 కిలోల యూరియా 1.0 కిలో పొటాష్ వేయాలన్నారు.

IN THE COURT OF THE VI ADDITIONAL JUNIOR CIVIL JUDGE AT KAKINADA
F.D.P.No.11/2024 in O.S.No. 216/2023

Between:-
Vasamsetty Satya Kumar ...**Petitioner/Plaintiff**
Chitturi Saibabu ...**Respondent/Defendant**

To.
Chitturi Saibabu S/o.Satyanarayana, Business, D.No.4-235, Grant Village, Hamlet of P.Mallavaram, Tallarevu mandal.

పై నెంబరు ఫైనల్ డిక్రి పిటిషన్ **(F.D.P.No.11/2024)** లో రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.01-09-2025** తేదికి వాయిదా వేసినారు మీరు ఆ రోజు ఉదయం **గం.10.30ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకొనవలెను లేని ఎడల పై ఫైనల్ డిక్రి పిటిషన్ మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం)
N.S.R.N.చౌదరి
అడ్వకేట్ కాకినాడ
సెల్.9848222565

PUBLIC NOTICE

Known to all that applicant **TEKUMUDI SURYASHARATH,** S/o. TEKUMUDI PRABHAKAR RAO and Co-Applicants TEKUMUDI KRISHNAVENI, W/o. TEKUMUDI PRABHAKARRAO have been sanctioned a Housing Loan by Repco Home Finance Ltd., for Composite Loan - Purchase of Vacant Plot and Residential Construction Thereon East Godavari District, Sri Kadiyam Sub-Registrar's Office Limits, Rajamahendravaram Rural Mandal, Hukumpeta Gram Panchayat, Hukumpeta Village, Present Rajamahendravaram Municipal Corporation Area Limits, T.S. No. 452/2 consisting site full extent of Ac.1-81 Cents in it North side an extent of Ac.0-60 Cents land divided in to house plots, in this plots, Plot No.1 consisting site an extent of 175-55 Square Yards vacant site and Plot No.5 consisting sie an extent of 225-68 Square Yards site in it west side an extent of 24-21 Square Yards site total an extent of 199-86 Square Yards as single item vacant site measurements, Boundaries: 1st Item: Plot No.1 an extent of 175-65 Square Yards vacantsite measurements, boundaries particulars: **EAST :** 59-10 Ft. Site of 2nd Item, therein **SOUTH :** 26-4 Ft. Property belongs to Marisetty Santha & Others 2 **WEST :** 60-3 Ft. Site of Plot No.2 as per Plan **NORTH :** 26-4 Ft. 30 Feet wide Road as per Plan Within the above boundaries, consisting site an extent of 175-65 Square Yards vacant site etc.,2nd Item: Plot No.5 an extent of 225-68 Square Yards sitein it west side an extent of 24-21 Square Yards vacant site measurements, boundaries particulars: **EAST :** 59-3 Ft. Remaining site in Plot No.5 **SOUTH :** 03-8 Ft. Property belongs to Marisetty Santha & Others **WEST :** 59-10 Ft. Site of 1st Item, therein **NORTH :** 03-8 Ft. 30 Feet wide Road as per PlanWithin the above boundaries, consisting site an extent of 24-21 Square Yards vacant site etc., Comprising the total of two items, an extent of 199-86 square yards vacant site and therein water sources, general ways, passage ways and with all usual easement rights and thesame to mortgaged by in favour of Repco Home Finance ltd., Rajahmundry Branch to avail Housing loan for Composite Loan - Purchase of Vacant Plot and Residential Construction Thereon of Rs. 55,00,000/- anybody havinginterest or claims over the property shall intimate to uswith in 7 days from the date of this publication inwriting.

KARTHA JAGADEEDH KUMAR,
Advocate, Office : D No.12-3-32/1A,
Besides Narayana School,
Aryapuram, Rajahmundry-533104

దస్తావేజు పోయినది

నా క్లయింటు **బూడిద సత్యనారాయణ** (లేటు) గారి కుమార్డు **బూడిద తాతబ్బాయ్,** డోరు.నెం.52-2-20రు రాజేంద్రనగర్, రాజమహేంద్రవరం వారు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం. నా క్లయింటు క్రియ దస్తావేజు **నెం.6162/2007 తేది. 30-04-2007,** శ్రీ మహేశ్వరం సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో రిజిష్టర్ కాబడిన ఒరిజినల్ దస్తావేజు, **ది.23-07-2025** తేదీన 3వ పట్టణ పోలీసు స్టేషన్, రాజమహేంద్రవరం పరిదిలో పడిపోయినవి, తరువాత ఎంత వెతికినా కనిపించలేదు. సదరు విషయాన్ని పోలీసువారికి తెలియచేసి రిపోర్టుకూడా ఇచ్చినాడు. కనుక పై దస్తావేజు ఎకరికైనా దొరికిన ఎడల శ్రీ 3వ పట్టణ పోలీసు స్టేషన్, రాజమహేంద్రవరం వారికి గాని ఈ క్రింది అడ్రసుకు అందచేయవలసినదిగా కోరుచున్నాము.

సుమన్ పాల్,న్యాయవాది
ప్లాట్ నెం.402, పూర్ణచంద్రారెడ్డి మేన్సన్, బాలాజీపేట,
రాజమహేంద్రవరం. సెల్.9440110235

IN THE COURT OF THE VI ADDL JUNIOR CIVIL JUDGE.KAKINADA
O.S.462/2024

Between:-
State Bank of India, Vakalapudi Branch, Kakinada Represented By its Branch Manager. ...**Plaintiff**
And
Paliki Yajamani ...**Defendant**

To.
Paliki Yajamani, S/o.Paliki Abbai, Hindu, D.No. 6-4-86, Indira Nagar, Pithapuram, Kakinada District.

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారు ద్వారా ఎన్నిసార్లు దావా సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.25-08-2025సం॥రం** తేదికి వాయిదా వేసినారు. మీరు ఆరోజు ఉదయం **గం॥10.30ని॥లకు** స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలియ పర్చకోవలెను. లేని యెడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
కె.వి.యస్.వి.లక్ష్మాజిరావు
అడ్వకేట్,కాకినాడ
సెల్.9866211196

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అడిషినల్ జిల్లా జడ్జి వారి కోర్టు
D.OP.No.84/2025

Between:-
1. శ్రీ చిన్నం శ్రీను తండ్రి చంద్రరావు, పురుషుడు, R/o.D.No. 5-73, హుకుంపేట, గోపాలపురం మండలం, తూర్పుగోదావరిజిల్లా. ...**పిటీషనర్**
మరియు
1. శ్రీమతి చిన్నం ఆదిలక్ష్మి, భర్త శ్రీను వయసు.27సం॥లు, స్త్రీ, అంగనవాడీ అసిస్టెంట్ D/o. Marapatla China Durga Rao, D.No.2-45, Karagapadu, Gopalapuram Mandal, E.G.Dist. ...**రెస్పాండెంట్**

పై నెంబరు DOP లో మీరు ప్రతివాది/ రెస్పాండెంట్ అయి ఉన్నారు. సదరు DOP లో మీరు ఎన్నిసార్లు శ్రీ కోర్టు వారు సమన్లు / నోటీసులు పంపించుచున్నను వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపించుచున్నందున శ్రీ కోర్టు వారు మీకు సబ్ స్టిట్యూట్ సర్వీసు ద్వారా సమన్లు / నోటీసులు అమలు పర్చుటకు **ది.11-08-2025 తేదిన** ఉత్తర్వులు ఇచ్చినందున పై కోర్టు వారి ఉత్తర్వు ప్రకారం ఈ ప్రకటన ద్వారా మీకు వాయిదా తెలియజేయడమైనది. కావున **ది.10-09-2025 తేది.ఉ.10.00గంటకు** మీ యొక్క హాజరు నిమిత్తం వాయిదా అయి ఉన్నది. ఆ రోజున మీరు స్వయంగా గాని లేదా న్యాయ వాది గారి ద్వారా గాని పై కోర్టు ఎదుట హజరు అయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేదీ 10-09-2025
యం.డి.వి.ప్రసాద్
అడ్వకేట్
కొవ్వూరు
కొవ్వూరు 18-08-2025
సెల్.9440596157

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. JUNIOR CIVIL JUDGE, KAKINADA
E.P.No.218/2023, O.S.No.242/ 2019

Between:
Polisetti Srinivasulu ...DHr
and
1) Vasamsetti Sreenubabu
2) Smt. Vasamsetti Lakshmi ...JDrs

పై నెంబరు అమలు గ్రంథములో JDrs వద్ద నుండి DHrకు రావలసిన డిక్రీ బాకీకి గాను JDrs తాలూకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని వేలపు యిస్తీహర్లు షరతులకు లోబడి ది.**03-09-2025** తేదీన ఉదయం గం॥ **10.30** ని॥ల లగాయితూ పై శ్రీ కోర్టువారి ఎదుట బహిరంగ వేలం వేయుదురు. పాడదలచినవారు వచ్చి సదరు వేలం పాటనందు పాల్గొని పాడుకోవలెను. వివరముల కొరకు పై శ్రీకోర్టు నజారత్ నందు గాని, DHr అడ్వకేటు గారి ఆఫీసు నందు గాని తెలుసుకొనవలెను.

SCHEDULE: East Godavari District, Kakinada Urban Mandal, Kakinada city, Kakinada Corporation area, Municipal Ward No.12, Block No.18, Ragampeta, Jamivari Sandhu, an extent of 216.72 sq.yds. or 181.20 sq.mtrs. Out of which joint undivided ½ share comes to 108.36 sq.yds. in which Assessment No.1060012866, D.No.18-4-9, Madrasu Terraced Daba situated within the following boundaries: **East:** 47.0 ft. or 14.43 mtrs. - Property of others, **West:** 47.0 ft. or 14.43 mtrs. - Propoerty belongs to Pampana Sai Kumar garu, **North:** 41.0 ft. or 12.49 mtrs. - Property belongs to Pampana Suresh Kumar garu, **South:** 42.0 ft. or 12.80 mtrs. - Jamivari Sandu alias Rajamargam.
With all easementary rights.
DHr Value: Rs.23,00,000/-
Amin Value: Rs.33,50,800/-, JDr Value: Not given

పితాని శ్రీనివాసరావు
అడ్వకేట్, M.R.O. ఆఫీసు వెనుక వీధి
కాకినాడ, సెల్: 9440614459

జనరల్ నోటీసు
మహారాజశ్రీ పిఠాపురం 12వ అడిషనల్ జిల్లా జడ్జి వారికోర్టులో
ఐ.ఎ.నెం.699/2023,
ఓ.ఎస్.నెం. 33/2016

బిట్వీన్-
యర్రా పద్మావతి ...**పిటీషనర్/వాది**
మరియు
చింతకాయల వెంకట్రామయ్య (డైడ్) వగైరాలు ...**రెస్పాండెంట్స్**

ఆర్12:- చింతకాయల రామలక్ష్మి, భర్త: లేటు సత్యనారాయణ మూర్తి, వయస్సు 50 సం॥లు, హిందూ గృహిణి, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.
ఆర్13:- చింతకాయల కె.ఎన్.ఎల్. సన్యాసి పాత్రుడు అనే సందీప్, S/o లేటు సత్యనారాయణ మూర్తి, హిందూ వ్యవసాయం, అల్లిపూడి గ్రామం, కోటనందూరు మండలం, కాకినాడ జిల్లా.

ప్రకటన

పై నెంబరు పిటీషనులో మీకు కోర్టు నుండి ఎన్నిసార్లు నోటీసులు పంపినను అవి తీసుకొనక నిరాకరించినందున సదరు పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం **ది.20.08.2025వ** తేదీన వాయిదా వేసినారు. కావున మీరు సదరు వాయిదా రోజున ప్రత్యక్షంగా గాని, ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట ఉదయం **10:30** ని॥లకు హాజరు అయ్యి, మీకు ఏమైనా ఆక్షేపణలు వున్నచో తెలియజేసు కొనవలెను, లేనిచో మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

వాయిదా తేది: 20.08.2025
శ్రీ కోర్టు వారి అనుమతితో
సలుగు కృష్ణ శేఖర్
అడ్వకేట్, లింగాలతోటకాలనీ,
పాయకరావుపేట, అనకాపల్లి జిల్లా,
సెల్ నెం. 9848354568